ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 146

మంగళవారం 26 నవంబర్ 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


ఆస్ట్రేలియాపై టీమిండియా

## ఘన విజయం

295 పరుగుల తేడాతో భారీ విజయం



.. వివరాలు 7లో

ప్రజల సమస్యలు ఎజెండాగా

## చర్చించాలి

సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం

పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ

- కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం
- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి
- రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు



న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్ : ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియంత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సం సిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంత మైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన

మిగతా 2 లో

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

## ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం



- నిబంధనల మేరకే టెండర్లు పిలిచాం
- చట్టబద్ధంగా పెట్టుబడులకు అనుమతులిస్తాం
- ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం
- ఢిల్లీకి వెళ్తున్నది లోక్ సభ స్పీకర్ కూతురి పెండ్లికి..
- నా దేశ రాజధాని పర్యటనకు ప్రాధాన్యత లేదు
- మీలా పెద్దల కాళ్లపై పడటానికి వెళ్లడం లేదు
- జైలుకెళ్లిన వారు సీఎం అయ్యేందుంటే కవితనే అవుతారు
- విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రకటన
- కేటీఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా

అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యం లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సి టీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని సీఎం వెల్లడించారు.

హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదా నీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు.

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

బీఆర్ఎస్ మీదే కేసులా? కాంగ్రెస్ మీద ఉండవా!

- లంబాడీల జోలికి వస్తే రణమే..
- లగచర్ల ఘటనపై 119 నియోజవర్గాల్లో ధర్నా చేస్తాం
- అల్లుడు, అదానీ కోసం సీఎం పని చేస్తున్నాడు
- మహబూబాబాద్ మహాధర్నాలో కేటీఆర్ ధ్వజం

అబద్దపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు.

హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబి డ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలం గాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని

మిగతా 3 లో



12,400 కోట్ల ఒప్పందాల

## సంగతేంటి?

- అదానీకి డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు చేస్తున్న కుట్రల మాటేమిటి?
- అదానీతో ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

03



హౌసింగ్ సొసైటీలకు

## సుప్రీం కోర్టు షాక్

02

ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు

వాళ్లు కట్టిన డబ్బును వడ్డీతో సహా చెల్లించండి

## అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి!

- వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి
- 22 రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శైలజ
- రేపు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్, కలెక్టరేట్ ముట్టడికి పిలుపు



ఆసిఫాబాద్ రోమింగ్ న్యూస్ : వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ(16) సోమవారం ప్రాణాలు విడిచింది. 22 రోజులుగా నిమ్స్‌లో ప్రాణాలతో పోరాడుతున్న విద్యార్థిని మృతి చెందింది. ఈ నెల 3న ఫుడ్‌పాయిజన్ కు గురైన మహాలక్ష్మి, జ్యోతి, శైలజను హైదరాబాద్‌కు తరలించారు. ఇద్దరు కోలుకోగా, శైలజ పరిస్థితి విషమంగా మారింది. ఈ నెల 11 నుంచి వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు.

మిగతా 3 లో



రాష్ట్రంలో అంబర్- రెసోజెట్

## పెట్టుబడులు

రూ.250 కోట్లతో

ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు

సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు అవకాశం

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

హైదరాబాద్,రోమింగ్ న్యూస్ : తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
26 నవంబర్
2024





# హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టు షాక్

**హైదరాబాద్, నవంబర్ 25 :** జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

# బ్యాంకాక్ నుంచి సిటీ సర్పాలు

**హైదరాబాద్, నవంబర్ 25:** శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులను చెక్ చేసిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎయిర్‌పోర్టులో పా ములు పట్టుబడటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సోమవారం ఉదయం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళల వద్ద విష సర్పాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకాక్ నుంచి పాములు తీసుకొస్తున్న వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారని అనుమానం వ్యక్తమవుతున్నది. వారిద్దరు పథకం ప్రకారంమే పాములను తీసుకొచ్చారా అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు.

# శీతాకాల సమావేశాలు రేపటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 25:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

# అంబర్- రెసోజెట్ పెట్టుబడులు

**హైదరాబాద్, నవంబర్ 25 :** తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఒ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు ఎజెండాగా చర్చించాలి

మొదటి పేజీ తరువాయి

చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

మొదటి పేజీ తరువాయి

అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

# అర్ధరాత్రి శ్మశానంలో కోడిని బలిచ్చిన అఘోరీ

## కేసు నమోదు చేసిన వరంగల్ పోలీసులు

**వరంగల్, నవంబర్ 25 :** నాగసాధు అఘోరీ .. ఈ పేరు ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో మార్మోగుతోంది. తన వికృత చేష్టలతో అటు మీడియా, ఇటు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేసింది. తాజాగా, అఘోరీ ఊహించని వివాదంలో చిక్కుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడిని చంపినందుకు ఆమెపై కేసు నమోదైంది. ఈ నెల 19న వరంగల్ నగర శివారులోని బెస్తంచెరువు శ్మశాన వాటికలో పూజలు చేసిన అఘోరి వికృత చేష్టలకు పాల్పడింది. రెండు రోజులు శ్మశానంలో విడిది చేసి అక్కడ విచిత్ర పూజలు చేసి బహిరంగంగానే కోడిని బలిచ్చింది. ఇది చూసిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తాజాగా వైరల్ అయ్యింది. శ్మశానంలో కోడిని బలివ్వడంపై కరీంనగర్ జిల్లాకు చెందిన జంతు ప్రేమికులు, లా విద్యార్థులు కసిరెడ్డి రోహన్ రెడ్డి, సౌమిత్ పటేల్‌లు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని మామునూరు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వీడియోలను పోలీసులకు సమర్పించారు. బహిరంగంగా కోడిని బలిచ్చి రక్తార్పణ చేయడం నేరమని.. కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అఘోరీపై సెక్షన్ 325 కింద కేసు నమోదు చేశారు. కాగా, పోలీసులు అఘోరికి ఎఫ్ఐఆర్ అందజేయడంతో పాటు స్టేషన్ బెయిల్ మంజూరు చేయరని పిటిషనర్ రోహన్ రెడ్డి తెలిపారు. రెండు నెలల్లోపు ఛార్జ్ షీట్ నమోదు చేస్తారని చెప్పారు. కేసు నిరూపణ అయితే ఒక్క రోజు నుంచి 5 ఏళ్ల వరకూ జైలు శిక్ష పడే ఛాన్స్ ఉంటుందని అన్నారు. ఏ మతం వారైనా దేవుళ్ల పేరుతో జంతుబలి ఇవ్వడం నేరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అఘోరీ ఎక్కడ ఉందో పోలీసులు గుర్తించలేదు. గత కొద్ది రోజులుగా ఏపీలో ఆలయాల వద్ద నాగసాధు అఘోరీ హల్చల్ చేసింది. కారులో ప్రయాణిస్తూ వివిధ ఆలయాలకు వెళ్లగా.. నగ్నంగా ఉండడంతో దర్శనానికి అనుమతించలేదు. అనంతరం ఆమె దుస్తులు ధరించి ఆలయాలను సందర్శించారు. ఇటీవలే మంగళగిరిలో నడిరోడ్డుపై హల్చల్ చేయగా పోలీసులు అఘోరీని అతి కష్టం మీద నిలువరించారు. మంగళగిరి హైవేపై బైఠాయించగా.. పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో ఆమె వారిపై దాడికి పాల్పడింది. అనంతరం తెలంగాణకు చేరుకుంది. ఈ క్రమంలోనే సంచలన వ్యాఖ్యలు చేసింది. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే.. తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని అఘోరీ మండిపడ్డారు. హిందూ దేవాలయాలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలకు నిరసనగా తాను ఆత్మహత్య చేసుకుంటానని అన్నారు. తెలంగాణలో తనను ఆపే మగాడు ఇంకా పుట్టలేదని పేర్కొన్నారు. తెలంగాణలో ఆలయాలు ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది. స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చింది. గో హత్యలను నివారించేందుకు పోరాడదామని చెప్పుకొచ్చింది.

# అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి!

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 29 తేదీన కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థినిలు అనారోగ్యానికి గురి కాగా, అందులో కొందరి పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థినిల పరిస్థితి మరింత క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అందులో ఒక విద్యార్థిని ఆరోగ్యం బాగుపడడంతో ఇంటికి పంపించారు. కాగా 9వ తరగతి చదువుతున్న చౌదరి శైలజ ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఇంటెన్స్ కేర్ యూనిట్లో ఉంచి చికిత్స అందించినప్పటికిని సోమవారం చౌదరి శైలజ మృతి చెందింది. ఫుడ్ పాయిజన్ జరిగిన రాత్రి వసతిగృహ అధికారులు నిర్లక్ష్యం చేయడంతోనే శైలజ ఆరోగ్యం విషమించిందని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అప్పటికప్పుడు శైలజకు మెరుగైన వైద్యం అందితే ప్రాణం దక్కేవని అంటున్నారు. తరచుగా వసతిగృహాలలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని , అయినప్పటికిని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు.



వసతి గృహాల నిర్వహణ అధ్వనంగా ఉండడం వల్లనే ఇలాంటి ఘటనలు ఎదురవుతున్నాయని విద్యార్థి సంఘాలు మండిప డుతున్నాయి. శైలజ మృతికి కారకులైన అధి కారులపై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

### విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి

అధికారుల నిర్లక్ష్యంతో బలి అయిన విద్యార్థిని శైలజ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని విద్యార్థ, గిరిజన, మాలి, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరుతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### 27న జిల్లా కలెక్టరేట్ ముట్టడి

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి ప్రభుత్వ హత్య అని వామపక్ష ,విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు ఆత్మకూరి చిరంజీవి, దుర్గం దినకర్ , గుడిసెల కార్తీక్ , తిరుపతి ఆరోపించారు. జిల్లా అధికారులే విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఆశ్రమ పాఠశాలలో సంఘటన జరిగిన తర్వాత కొంత మంది అధికారులని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. కానీ విద్యార్థినీ ప్రాణాలు కోల్పోయిందని అన్నారు. జిల్లా లో ఆ విద్యార్థిని మృతికి కార్మికులైన ఐటిడిఓ పిఓ, డిటిడిఓ, ఏటిడిఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ సంఘటనకు బాధ్యులైన హెచ్ఎం వార్డులను రిమోల్డ్ సర్వీస్ చేయాలని, 27 తేదీన ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతోపాటు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని ప్రజాసంఘాల నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

# రేవంత్ సర్కార్ నిర్లక్ష్యానికి బలైన విద్యార్థిని

## హరీశ్‌రావు విమర్శ.. విద్యార్థికి కన్నీటి నివాళి

**హైదరాబాద్, నవంబర్ 25 :** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గురుకుల పాఠశాలలు అధ్వాన్నంగా మారి విద్యార్థులు చనిపోతున్నారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని వెంటాడుతదన్నారు. 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ అని హరీశ్ రావు పేర్కొన్నారు. శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిండు సీఎం రేవంత్ రెడ్డి. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చింది. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందింది. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు

**నారాయణపేట :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పింఛన్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వృద్ధులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు హయాంలో నెలనెలా సక్రమంగా పింఛన్ ఇచ్చేవారన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నుంచి 20వ తేదీలోగా పోస్టాఫీస్‌లో డబ్బులు ఇచ్చేవారని, ఈ నెల 25వ తేదీ వచ్చినా ఇంకా డబ్బులు ఇవ్వలేదని మండిపడ్డారు. పోలీసులు వృద్ధుల వద్దకు చేరుకొని రెండ్రోజుల్లో పింఛన్ ఇచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు నిరసన వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
26 నవంబర్
2024






# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

- బీఆర్ఎస్ మీదే కేసులా? కాంగ్రెస్ మీద ఉండవా!
- లంబాడీల జోలికి వస్తే రణమే..
- లగచర్ల ఘటనపై నియోజవర్గాల్లో ధర్నా
- అల్లుడు, అదానీ కోసం సీఎం పని చేస్తున్నాడు
- మహబూబాబాద్ మహాధర్నాలో కేటీఆర్




మొదటి పేజీ తరువాయి

అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకు న్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగ ల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవ ర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నార ని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

### ఫార్మా విలేజ్ ఎవరి కోసం..

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి?



- అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!
- ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?
- అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 25 :** సీఎం తీసుకున్న ఈ నిర్ణయంపై హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# కూతురుతో సహా తండ్రి ఆత్మహత్య

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(ప్రజా శంఖారావం):** అప్పుల బాధ, భార్య కూతురి అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి తన కూతురుతో సహా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన సోమవారం తెల్లవారుజా మున మూడు గంటల ప్రాంతంలో చోటుచేసుకుం ది. ఈ విషయం వెలుగులోకి రావడంతో పోలీసు లు, గజఈతగాళ్లతో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా ఐదు గంటల తర్వాత మృతదేహాలు బయటకు వచ్చాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ బోయి గల్లీకి చెందిన రఘుపతి క్రాంతి (35), మానసలు దంపతులకు . 18 నెలల నేహాతో పాటు మరో ఆరు నెలల కూతురు ఉంది. రఘుపతి క్రాంతి ధర్మారంలోని గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన పెద్ద కూతురు నేహ (18 నెలలు) పుట్టినప్పటినుండే మెదడు సమస్య వ్యాధితో బాధపడుతుంది. దీంతో ఆమెకు గత కొన్ని నెలలుగా నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స జరిపిస్తున్నారు. దీంతోపాటు ఇటీవల కాలంలో క్రాంతి భార్య మానసకు రొమ్ము క్యాన్సర్ రావడంతో సర్జరీ జరిపించారు. వీరిద్దరికి అనారోగ్య సమస్యతో చికిత్స జరిపించగా భారీగా అప్పులు పెరిగిపోయాయి. చాలీచాలని వేతనంతో పాటు భార్య కూతురి అనారోగ్య సమస్య అందుకు చేసిన ఖర్చు అతనిని తీవ్ర మానసిక వేదనకు గురిచేసింది. ఇందులో భాగంగానే కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆదివారం నాడు తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నాడు. అందరూ నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున మూడు గంటల కు తన పెద్ద కూతురు నేహాను నిద్రలేపి ఫ్యాషన్ ప్రో బైక్ పై న్యాల్కల్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ తన బైకును నిలిపి న్యాల్కల్ మాసాని చెరువులో కూతురుతో సహా దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు రాసిన సూసైడ్ లో తాను జీవితంపై విరక్తి చెంది చనిపోతున్నానని అదేవిధంగా తన కూతురు మానసికంగా పడుతున్న క్షోభను చూడలేక ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్టు సూసైడ్ నోట్ రాసిపెట్టారు. నేను, నా కూతురుతో కలిసి న్యాల్కల్ చెరువులోనే ఆత్మహత్య చేసుకుంటున్నానని ఉదయం తర్వాత మా శవలను బయటకు తీయాలని సూసైడ్ నోట్ రాసి పెట్టడంతో దాని ఆధారంగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో మృతదేహాలు లభించడంతో పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రిలోని మార్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ వెల్లడించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త కూతురి మృతదేహాలను చూసిన క్రాంతి భార్య మానసతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో బోయిగల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సంభాల్ కాల్పులపై దురదృష్టకరం

## రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ


**న్యూఢిల్లీ, నవంబర్ 25 :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస, కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. "అన్ని పార్టీల మాట వినకుండా పరిపాలన అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ-ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న



ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

**ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత**
**పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు**



**హైదరాబాద్, నవంబర్ 25 :** తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కారణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతుంది. తమిళనాడు శ్రీలంక తీరం వైపునకు వెళ్లి అక్కడ మరింత బలపడబోతోంది. ప్రస్తుత అల్పపీడన ప్రభావం కొంత వరకు కోస్తా ఆంధ్రపై కనిపిస్తోంది. ఆకాశం మబ్బులు పట్టి ఉంది. ఇది వాయుగుండంగా మారితే బుధవారం నుంచి శనివారం వరకు వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీలంక సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్న అల్పపీడనం దక్షిణ కోస్తాపై ప్రభావం చూపబోతోంది. ఈ సాయంత్రం నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. దక్షిణ కోస్తాతోపాటు రాయలసీమపై కూడా ప్రభావం ఉంటుంది. వర్షపు జల్లులు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు బలమైన గాలులు కూడా వీస్తాయి. దీంతో చలి తీవ్రత మరింతగా పెరగొచ్చు. సముద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు కారణంగా మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. నాలుగు రోజుల పాటు సముద్రంపై అల్పపీడన ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. రైతులు కూడా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

# కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

## కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, నవంబర్ 25 :** కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# లగచర్ల ఘటనలో అమాయకులను జైల్లో పెట్టారు

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**హైదరాబాద్,నవంబర్25 :** లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరికాదని, ఇది ఎస్సీ, ఎస్సీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
26 నవంబర్
2024



# కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

## ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కళాశాలకు బాసట

## రూ. 4 కోట్ల విరాళం ఇచ్చిన దొడ్ల డైరీ




హైదరాబాద్,నవంబర్ 25 : పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ. 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ ప్రతినిధి బీ.వీ.కే. రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి అయిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అందించారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డై రీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర , బాలికల వసతి గృహల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ ఎ÷-లాంట్ ఏర్పాటు , ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని అఇక్ష శ్రీ బీ. వీ, కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు . ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, మాట్లాడుతూ కళశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ను, చైర్మన్ శ్రీ సునీల్ రెడ్డి,సంస్థ బి .వీ. కే రెడ్డి లను అభినందించారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో కోర్సును ప్రారంభించే అవకాశం ఉ ంటుందని విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ తెలిపారు.

# లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు




ముంబయి,నవంబర్ 25 : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన నేపథ్యంలో సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 80వేల ఎగువకు చేరింది. నిఫ్టీ 24,200 పాయింట్ల ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 80,193.47 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,117.11) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లకు పైగా లాభపడి 80,473.08 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 992.74 పాయింట్ల లాభంతో 80,109.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 314.65 పాయింట్ల లాభంతో 24,221.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ కాస్త బలపడి 84.30కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్‌అండ్‌టీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2672 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బీఎస్‌ఈ సెన్సెక్స్ సూచీలోకి జొమాటోను తీసుకొంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఇవాళ ఆ కంపెనీ షేరు రాణించింది. ఇంట్రాడేలో 7 శాతం మేర లాభపడిన ఆ షేరు.. చివరికి 3.29 శాతం లాభంతో రూ.272.90 వద్ద స్థిరపడింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేరు 2.40 శాతం కుంగి 953.35 వద్ద ముగిసింది.

# కాశ్మీర్‌కు 370ని ఆనాడే అంబేద్కర్ వ్యతిరేకించారు

## కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

న్యూఢిల్లీ,నవంబర్ 25 : రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా.బీఆర్ అంబేద్కర్ జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడాన్ని వ్యతిరేకించారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు అది విరుద్ధమని ఆయన భావించారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని అంబేద్కర్ లేనప్పుడు రాజ్యాంగ పరిషత్తు హడావుడిగా ఆమోదించిందన్నారు. విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం' పేరుతో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ఈ విధంగా మాట్లాడారు. రాజ్యాంగ పరిషత్తు ముందుకు వచ్చిన అన్ని అంశాలపై తొలుత మాట్లాడింది అంబేద్కర్. నిత్యం అనేక గంటలపాటు లేదా ఒక్కోసారి రోజు మొత్తం దీనిపై చర్చలు జరిగేవి. ఈ చర్చలకు అంబేద్కర్ సమాధానాలు ఇచ్చేవారు. డిబేట్లలో ఆయనే ఎక్కువగా మాట్లాడినట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ, ఆర్టికల్ 370ని మాత్రం ఆయన వ్యతిరేకించారని అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పేర్కొన్నారు. అయితే, దీనిని ఆమోదించాలని జవహర్‌లాల్ నెహ్రూ పట్టుబట్టారని, ముసాయిదా కమిటీలోని మరో సభ్యుడికి దీని ఆమోదం బాధ్యత అప్పగించారని అన్నారు. ఆమోదం తెలిపే సమయంలో అంబేద్కర్ అక్కడ లేరని, ఆసుపత్రికి వెళ్లారని అన్నారు. బీఆర్ అంబేద్కర్ నిజమైన దేశభక్తుడని కేంద్ర మంత్రి కొనియాడారు.

# వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..



నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉ ండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే

తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే.

పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉ లవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.

వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉ పయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి..

తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు

ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉ ంటుంది.

మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు

నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉ త్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం,

సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# కాంగ్రెస్ బ్రాండ్ కోల్పోయింది

## ఎంపీ కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ,నవంబర్ 25 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటిగా ఎంపీ కంగనా రనౌత్ అభివర్ణించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ బ్రాండ్ హోదాను కోల్పోయిందని, ఇప్పుడు ప్రాంతీయ అస్తిత్వానికి దిగజారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటిగా ఆమె అభివర్ణించారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, నేడు, భారతదేశ ప్రజలు బ్రాండ్‌లను నమ్ముతున్నారు, స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ పార్టీని కూడా బ్రాండ్‌గా పిలిచే సమయం ఉ ంది. కానీ నేడు, పార్టీ ప్రాంతీయ పార్టీగా దిగజారింది." అని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. నేటి కాలంలో ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసం కోల్పోయారని, ప్రజలు ఇప్పుడు సుస్థిర ప్రభుత్వం, అభివృద్ధిని కోరుకుంటున్నారని, మహారాష్ట్రలో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించడానికి ఇదే కారణమని ఆమె అన్నారు. పిఎం మోడీ నాయకత్వాన్ని ఆమె ఇంకా ప్రశంసిస్తూ, "పిఎం మోడీ అజేయుడు. భారతదేశ ప్రజలు అతన్ని అజేయంగా మార్చారు. అతను తన జీవితమంతా తపస్సులో గడిపాడు. నేను మతపరమైన ఆలోచనలు ఉన్న వ్యక్తిని, అందుకే ఆయన అని నేను నమ్ముతున్నాను. దేశ శ్రేయస్సు కోసం పుట్టారు, అలాంటి సన్యాసి , ఆదర్శవంతమైన వ్యక్తి ఎక్కడ దొరుకుతాడు? మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిని బీజేపీ హైకమాండ్ నిర్ణయిస్తుందని కంగనా పేర్కొంది. "నేను చాలా చిన్న స్థాయిలో ఉన్నాను. నిర్ణయం హైకమాండ్ వద్ద ఉంటుంది. బిజెపి , పార్టీ ప్రజలు ఒకే సూత్రాన్ని అనుసరిస్తారు-ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం లేదా హిందుత్వ. బిజెపిలో, కార్యకర్తలు , నాయకులు అందరూ ఒకటే" అని ఆమె అన్నారు. అన్నారు. భాస్కర్ వ్యాఖ్యలు నిరాశను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొంటూ బాలీవుడ్ నటి స్వర భాస్కర్‌పై కంగనా కూడా విరుచుకుపడింది. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో ప్రతి చిన్నారి మోడీ మోడీ అని మాట్లాడటం చూశాను' అని ఆమె అన్నారు. 'దేశాన్ని విభజించాలని మాట్లాడిన వారికి ఈరోజు ప్రజానీకం గుణపాఠం చెప్పిందని.. నేడు ఆ వ్యక్తులు ప్రవర్తిస్తున్నారు. విసుగు చెందిన పిల్లి స్తంభాన్ని గీకినట్లు." ఉందని అన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 5,431 మందికి లీగల్ నోటీసులు

## వాహన యజమానుల పెండింగ్ చలాన్ల డేటా సేకరణ

వరంగల్,నవంబర్25 : వరంగల్ నగరంలో నిత్యం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి వారికి లీగల్ నోటీసులు అందజేసే పనిలో పడ్డారు ట్రాఫిక్ పోలీసులు. పోలీసులు తమ వాహనంపై పదికి పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహన యజమానుల డేటాను సేకరించారు , వారిలో ఇప్పటివరకు 5,431 మందికి లీగల్ నోటీసులు పంపారు. నగర పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమార్కులకు జరిమానాలు విధించడం ద్వారా ఈ పద్ధతిని అరికట్టేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుత సంవత్సరంలో ట్రాఫిక్ పోలీసులు 1115 మందిపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచి జరిమానాలు వసూలు చేశారు. నగరంలో అక్రమాలకు పాల్పడిన 71,782 వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయని పోలీసులు గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొలుత మూడు చలాన్లు దాటిన వాహనదారులపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. చలాన్లు చెల్లించకుండా తప్పించుకున్న వాహనదారులను స్పెషల్ డ్రైవ్‌లో పట్టుకుని వారి వాహనాలను సీజ్ చేశారు. గతంలో రెండుసార్లు చలాన్లపై భారీ రాయితీ ఇచ్చినా చాలా మంది వినియోగించలేదు. ప్రస్తుతం 150 పెండింగ్‌లో ఉన్న చలాన్ వాహనాలు నగర రోడ్లపై తిరుగుతున్నాయని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. జరిమానా విధించిన మూడు రోజుల్లోనే ఇ-చలాన్‌లు స్వయంచాలకంగా కోర్టుకు రిఫర్ చేయబడతాయని, ఉల్లంఘించిన వారిపై ప్రత్యక్ష చర్యలు తీసుకునే అధికార పరిధి పోలీసులకు లేకుండా పోతుందని పోలీసు అధికారులు వెల్లడించారు . పర్యవసానంగా, చలాన్లతో సంబంధం ఉన్న భయ భావం ప్రజల్లో తగ్గిపోయింది.ట్రాఫిక్ పోలీసులు అత్యధిక సంఖ్యలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాలను గుర్తించారు, చాలా వాహనాలు తక్కువ ప్రభావంతో ఏడాది పొడవునా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నాయని సూచిస్తున్నాయి. "ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు వాహనాలపై చలాన్‌లు నిరంతరం జారీ చేయబడతాయి , మొత్తం పెరుగుతూనే ఉంటుంది. వాహన యజమాని దానిని విక్రయించడానికి ప్రయత్నించే వరకు ప్రభావితం కాదు, ఎందుకంటే అమ్మకం సమయంలో %=మా% ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అందించబడుతుంది , ఆ తర్వాత మాత్రమే పెండింగ్ చెల్లింపులను పరిష్కరించాలి, "అని ఒక అధికారి తెలిపారు. ఈ ఏడాది చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న చలాన్లన్నీ చెల్లించేలా చూడాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు.



## విద్యార్థులపై కక్షకట్టిన చంద్రబాబు

**విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది**

**కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో తిరోగమనం**

**డిసెంబర్ నాటికి 3500 కోట్ల బకాయిలు**

**ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు**



అమరావతి, నవంబర్ 25 : ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే"కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని విమర్శించారు జగన్. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసిందన్నారు. 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను కూడా దెబ్బతీశారని ధ్వజమెత్తారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువుతున్నవారినీ ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని అన్నారు. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని తెలిపారు. తలరాతలను మార్చేది చదువులు మాత్రమేనని గట్టిగా నమ్ముతూ వైయస్సార్‌సీపీ హయాంలో మొత్తం ఈ రెండు పథకాలకే రూ.18వేల కోట్లు వరకూ ఖర్చు చేశామని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా జనవరి-మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు వేయనీయకుండా కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. పోనీ ఎన్నికలైన తర్వాత జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన, ఏప్రిల్-జూన్, తర్వాత జులై-సెప్టెంబరు త్రైమాసికాలకు సంబంధించి ఫీజులు చెల్లింపులో అడుగూ ముందుకు పడ్డంలేదన్నారు. ఇప్పుడు అక్టోబరు-డిసెంబరు త్రైమాసికం కూడా సగం గడిచిపోయిందన్నారు. సుమారు రూ.2,800 కోట్లకుపైగా ఫీజులు రీయింబర్స్ చేయాల్సి ఉందని వివరించారు. మరో రూ.1,100 కోట్లు వసతిదీవెన బకాయిలు ఉన్నాయన్నారు. మొత్తంగా డిసెంబర్ నాటికి రూ.3,900 కోట్లకు చేరుకుంటాయని తెలిపారు. కానీ, ఈ ప్రభుత్వం తీరు చూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి, కాళ్లేమో గడపకూడా దాటడం లేదు అన్నట్టు ఉందని విమర్శించారు. ఫీజులు కట్టక 11 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. తల్లిదండ్రులు అప్పులు చేయడమో, వాటిని తీర్చలేక ఆస్తులు అమ్ముకోవడమో చేయాల్సి వస్తోందన్నారు. ఏ దారీలేనివారు తమ పిల్లలను పనులకు తీసుకెళ్తున్నారు. చదువులకు నిలయమైన ఏపీలో దౌర్భాగ్యకర పరిస్థితులు ఇవి అంటూ విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.6,500 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలను తీర్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది వైసీపీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. 'అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో రూ.3500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు.

## అర్ధరాత్రి అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి

**జగన్ -అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి**

**సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ**



అమరావతి, నవంబర్ 25 : మాజీ సీఎం జగన్ అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె బహిరంగ లేఖ రాశారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారమని.. ఈ అక్రమ ఒప్పందాలతో 25 ఏళ్ల పాటు పాటు ప్రజలపై రూ.లక్షన్నర కోట్ల భారం పడుతుందని అన్నారు. 'విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఈ విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయి. జగన్ ఏపీ పరువును తీశారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. అదానీ దగ్గర నుంచి గుజరాత్ యూనిట్ ధర రూ.1.99 పైసలకు కొంటుంటే, ఏపీ మాత్రం యూనిట్ ధర రూ.2.49 పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారు.' అని షర్మిల మండిపడ్డారు.

అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయని.. ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకొన్నట్లు షర్మిల చెప్పారు. 'ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కూడా ఎలాంటి ప్రజాభిప్రాయం సేకరించకుండా, అదే కంపెనీ ఇతర రాష్ట్రాల్లో చేసుకున్న ఒప్పందాలను పరిశీలించకుండా వెంటనే ఆమోద ముద్ర వేశారు. అర్ధరాత్రి హడావుడిగా చేసిన అనుమతుల వెనుక దర్యాప్తు జరగాలి. అత్యవసరంగా సోలార్ పవర్‌ను కొనాల్సిన అవసరం ఏమొచ్చిందో, నిజానిజాలు ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలియాలి. అదానీతో ఒప్పందాల రద్దుతో పాటు కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. అలాగే 2019 నుంచి 2024 మధ్య అదానీతో జరిగిన ఒప్పందాల మీద పూర్తిగా విచారణ జరగాలి.' అని లేఖలో ప్రస్తావించారు. 'మన దేశం, రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కెట్‌లో చర్చల మీద చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ముడుపుల అంశంలో కనీసం మీరు నోరు విప్పడం లేదు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్టుతో పాటూ, రోప్‌వే నిర్మాణం, బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు, కొత్తగా సోలార్, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీకి కట్టబెట్టేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం గారిని డిమాండ్ చేస్తున్నాం. ముడుపుల వ్యవహారంలో అదానీ కంపెనీ చేసే కుట్ర ఏంటో తేటతెల్లం అయ్యింది. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విషయం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపెనీతోనే ముందుకువెళ్తారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెడతారా తేల్చుకోవాలి. గంగవరం పోర్టు అదానీకి అమ్మడంపైనా విచారణ జరగాలి. గంగవరం పోర్టు తక్కువ ధరకు కట్టబెట్టడం వెనుక దాగి ఉన్న మర్మమేంటో కూటమి ప్రభుత్వం బయటపెట్టాలి. 2008న అప్పటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం గంగవరం పోర్ట్ తిరిగి ప్రభుత్వపరం అయ్యేలా చర్యలు చేపట్టాలి.' అని లేఖలో పేర్కొన్నారు.

# చిక్కీల్లో సైతం డబ్బులు కాజేసిన జగన్

**సుద్దపూసలా కబుర్లు**

**చెప్పడం వింతగా ఉంది**

**గత ఐదేళ్లలో విద్యా**

**వ్యవస్థను నాశనం చేశారు**

**జగన్ కు మంత్రి నారా**

**లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్**



అమరావతి, నవంబర్ 25 : ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంపై జగన్, లోకేష్ మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడిచింది. కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి నుంచి ఫీజు రీయింబర్స్ చేయలేదని జగన్ విమర్శలు చేస్తే .. చిన్న పిల్లలకు అందించే చిక్కీల్లో సైతం డబ్బులు ఎగ్గొట్టిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు సుద్దపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్న జగన్ విమర్శలపై ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే"కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. అసలు విద్యార్థులకు డబ్బులు ఎగ్గొట్టిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు సుద్దపూసలా కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి నారా లోకేష్. మీ నిర్వాకాన్ని నా యువగళం పాదయాత్రలోనే విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం.' అని మంత్రి పేర్కొన్నారు.'గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లల్లో 4 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా?. ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధం చెయ్యకుండానే సీబీఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్‌లోకి వెళ్లేవారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేశామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే.' అంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నాడు - నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలిందని లోకేశ్ మండిపడ్డారు. వైసీపీ హయాంలో పాఠశాలల్లో బల్లలు, తాగునీరు, టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని ధ్వజమెత్తారు. తన క్షేత్రస్థాయి పర్యటనల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వల్ల జరుగుతున్న అనర్థాలను మీరు నేరుగా తల్లిదండ్రులనే అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. 'మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరి చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీతో భర్తీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం. రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యా రంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యా రంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!' అని లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి రోడ్లకు టోల్‌టాక్స్

**ప్రయోగాత్మకంగా టాక్స్ పెట్టాలని**

**నిర్ణయించిన ప్రభుత్వం**

**గోదావరి జిల్లాల నుంచే ప్రారంభం**

అమరావతి, నవంబర్ 25 : అభివృద్ధి సంస్కరణలు ఎప్పుడూ ప్రభుత్వానికి కత్తి మీద సాములానే ఉంటాయి. ఒక్కోసారి ప్రజల్లో మంచి పేరు తెచ్చి పెడితే మరోసారి అదే తీవ్ర వ్యతిరేకతను రగులుస్తుంది. ఇప్పుడు ఏపీలోని కూటమి ప్రభుత్వం అలాంటి ప్రయోగాన్ని చేపడుతోంది. అదే జిల్లా రోడ్లకు సైతం టోల్ టాక్స్ వర్తింపజేయాలనే ఆలోచన. ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా 18 రోడ్లను ఎంపిక చేసి టోల్ టాక్స్ ఆచరణలో పెట్టబోతుంది. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నేషనల్ హైవేలకు పిలిచినట్లుగానే ఏపీలోని జిల్లా రోడ్లకు సైతం టెండర్లు పిలిచి అభివృద్ధి చేస్తామన్నారు చంద్రబాబు. ఈ పనిని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలుగా అప్పజెప్పాలి అనేది ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం తమ దగ్గర ఉన్న కొంత మొత్తం (900కోట్లు) తో రాష్ట్రంలోని రోడ్లకు ఉన్న గుంతలు పూడ్చే పనిలో ఉన్నామని వివరించారు. వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అప్పజెప్పడమే మంచి ఆలోచన అన్నట్టుగా చెప్పరాయన. అయితే ఈ ఆలోచన ఆచరణలోకి రావాలంటే రాష్ట్రంలోని రోడ్లకు కూడా హైవేలకు ఉన్నట్టే టోల్ టాక్స్ వసూలు చేయాల్సి ఉంటుంది అని సమాచారం. గ్రామాలు మండలాలు మినహాయించి పట్టణాలను కలిపే రాష్ట్ర స్థాయి రోడ్లకు టోల్ టాక్సులు విధిస్తే ఎలా ఉంటుంది అని ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. అయితే ఈ టోల్ టాక్స నుంచి బైకులు, ట్రాక్టర్లు, చిన్న చిన్న ట్రక్కులు, ఆటోలను మినహాయించనున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 18 ఆర్ అండ్ బీ రహదార్లును గుర్తించినప్పటికీ ముందుగా ఈ ప్రయోగాన్ని గోదావరి జిల్లాల నుంచి ప్రారంభించే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. ఇలా జిల్లా స్థాయి రోడ్ల నుంచి టోల్ టాక్స వసూలు చేయడం వల్ల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్‌లో రోడ్లు అభివృద్ధి చేయడం ఈజీ అవుతుంది. కానీ ఇందులో మరో సమస్య ఉందనేది ప్రజా సంఘాల వాదన. ఇప్పటికే రాష్ట్రంలో నిత్యవసర ధరలు పెరిగి పోయాయి. అదికాక ఆల్రెడీ హైవేలుకు టాక్సలు కడుతున్నారు ప్రజలు. ఇప్పుడు రాష్ట్రంలో రోడ్లకు కూడా టాక్సలు విధిస్తే అది బూమ్‌రాంగ్ అయ్యే ప్రమాదం లేక పోలేదు. గతంలో విద్యుత్ ఛార్జీల సంస్కరణల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. అబిడ్స్ కాల్పుల ఘటన ఇప్పటికీ చంద్రబాబు పాలనకు ఒక మచ్చలా ఉండిపోయింది. ఇప్పుడు తాజాగా రాష్ట్రస్థాయిలో రోడ్లకు టోల్ టాక్సలు అంటే దాన్ని ప్రజలు ఎలా తీసుకుంటారో అనేది అధికార పార్టీలోనే చర్చను లేవనెత్తుతోంది. అందుకనే ఏపీ ప్రభుత్వం హడావుడిగా ఈ ఆలోచనను ఆచరణలోనికి తెచ్చేయకుండా ముందుగా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలను సూచించింది. మరి ప్రభుత్వ ఆలోచన ఆచరణలో సాఫీగా సాగుతుందా లేదా తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే.తొలి విడత 18 రోడ్లను ప్రభుత్వం ఎంపి చేసింది. దీన్ని తర్వాత 68 రోడ్లకు విస్తరిస్తారు. మొదటి విడతలో 1,307 కి.మీ. రోడ్లు పీపీపీ ద్వారా బాగు చేస్తే... రెండో విడతలోని 3,931 కి.మీ.లు ట్రిబుల్ పీ విధానంలో రూపురేఖలు మారుస్తారు.

## ఢిల్లీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 25 : ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లారు. ఆయన ఎవరితో అయినా సమావేశం అవుతారా లేదా అన్న దానిపై స్పష్టత లేదు. అయితే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇంట్లో జరగనున్న ఓ శుభకార్యంలో పాల్గొనే అవకాశం ఉంది. ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నారు కాబట్టి అధికారికంగా ప్రకటించలేదని అంటున్నారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ రెండో సారి ఢిల్లీ వెళ్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆయన ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో సమావేశం అయ్యారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం కోసం ఆయనను అమిత్ షా పిలిచినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత ఇప్పుడు మరోసారి ఢిల్లీ వెళ్తున్నారు. పవన్ కల్యాణ్ ఢిల్లీలో రాజకీయ పరమైన సమావేశాలు జరిపే అవకాశం లేదేని అలాగే.. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎంగా కేంద్ర మంత్రుల్ని.. కూడా కలిసే అవకాశం లేదని ఈ ఢిల్లీ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనదేనని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో ఎన్డీఏకు కీలక మిత్రపక్షంగా వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్రలో చురుకుగా ప్రచారం చేయడంతో ఆయన ప్రచారం చేసిన అన్ని ప్రాంతాల్లోనూ అభ్యర్థులు మంచి విజయం సాధించారు. బీజేపీ అగ్రనేతల సూచనల మేరకే పవన్ కల్యాణ్ ఇటీవలి కాలంలో ఎక్కువగా హిందూత్వవాదాన్ని వినిపిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఈ విషయంలో స్పష్టత లేదు. ఈ అంశంపై ఆయన ఎప్పుడూ నేరుగా బీజేపీ నేతలతో సంప్రదింపులు జరపలేదు. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని తేలిన తర్వాత ఆయన సనాతన ధర్మ పోరాటాన్ని ఎంచుకున్నారు. ప్రత్యేకంగా వారాహి డిక్లరేషన్ ను కూడా ప్రకటించారు. తమిళనాడులో డీఎంకే రాజకీయ వారుసజిగా పేరు తెచ్చుకున్న యువనేత, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ విమర్శలు గుప్పించారు. తరపున హిందూత్వ వాదాన్ని తమిళనాడులో వినిపించేందుకు పవన్ ను ఉపయోగించుకుంటారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీ పర్యటనలో ఏమైనా రహస్య సమావేశాలు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన ఆసక్తి రేపుతోంది.

## పరారీలో రామ్‌గోపాల్ వర్మ?

**తమిళనాడులో ఉన్నట్టు**

**గుర్తించిన పోలీసులు**

అమరావతి, నవంబర్ 25 : దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ పరారీలో ఉన్నట్టు ప్రకాశం జిల్లా పోలీసులు అనుమానిస్తున్నారు. రెండుసార్లు విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు ఖాయమని గ్రహించిన ఆయన తప్పించుకుని తిరుగుతున్నారని భావిస్తున్నారు. అందుకే ఆయన ఎక్కడ ఉన్నా సరే పట్టుకోవాలని చూస్తున్నారు. అయితే ఇప్పుడు పోలీసులకు అందుకున్న సమాచారం ప్రకారం తమిళనాడులో ఆర్జీవీ ఉన్నారని తెలుస్తోంది. అందుకే ఆయన్ని అక్కడే పట్టుకోవాలని చూస్తున్నారు. తమిళనాడులో ఉన్న ఆర్జీవీ అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అక్కడి పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయనకు వ్యతిరేకంగా నమోదు అయిన కేసుల వివరాలు, కోర్టు తీర్పులను పోలీసులకు తెలియజేశారు. ఈ మేరకు ఆయన అరెస్టుకు సహకరించాలని వారిని కోరబోతున్నారు. ఆర్జీవీ ఇంట్లోనే విచారణ చేసేందుకు ప్రకాశం జిల్లా పోలీసులు హైదరాబాద్‌లో ఉన్న ఇంటికి వచ్చారు. అప్పటికే ఆయన ఇంటి నుంచి వెళ్లిపోయారని సిబ్బంది తెలియజేశారు. ఎక్కడికి వెళ్లారని ఆరా తీస్తే తమకు తెలియదని చెప్పారు. అయితే పోలీసులు వారిని విచారించి ఆర్జీవీ ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై వివరణ ఇవ్వాలని విచారణకు రావాలని ఇప్పటికే రెండుసార్లు ఒంగోలు పోలీసులు ఆర్జీవి నోటీసులు జారీ చేశారు. తనకు షూటింగ్ ఉన్నందున విచారణకు హాజరుకాలేనని మొదటి సారి పోలీసులకు సమాధానం చెప్పారు ఆర్జీవి. రెండోసారి నోటీసులు జారీ చేశారు. దాని ప్రకారం ఇవాళ హాజరుకావాల్సి ఉంది. దీంతో ఆయన విచారణకు హాజరుకాకపోవడంతోపాటు మరో రెండు వారాల సమయం కావాలని కోరినట్టు చెబుతున్నారు. విచారణకు ఆర్జీవీ మరింత సమయం అడగడంతో పోలీసులు నేరుగా ఆయన ఇంటికి వచ్చారు. ఇలా ఇంటికి రావడంపై ఆర్జీవీ అడ్వకేట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ల విచారణ పెండింగ్‌లో ఉందని మరో రెండు వారాలు గడువు కూడా కోరామన్నారు. దీనికి సమాధానాలు చెప్పకుండా నేరుగా ఇంటికి రావడమేంటని అంటున్నారు. తాము డిజిటల్ విచారణకు అంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరవుతామని కూడా చెప్పినట్టు వెల్లడించారు. వీటికి అంగీకరించకుండా నేరుగా రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రెబల్‌గా ఉంటూ నాకు నచ్చిందే చేస్తా... నచ్చినట్టు బతుకుతా అనే ఓ వర్గానికి డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ ఇన్‌స్పిరేషన్. భయమనేది తన బ్లడ్‌లోనే లేదు అంటూ చెప్పుకొచ్చే వర్మలో భయం మొదలైందనే చర్చ నడుస్తోంది. ప్రత్యర్థులపై మెయిన్ మీడియాలో ఇంటర్వ్యూల ద్వారా, సోషల్ మీడియా పోస్టుల ద్వార చెలరేగిపోయే ఆర్జీవీ ఇప్పుడు డిఫెన్స్‌లో పడ్డారు. సోషల్ మీడియా పోస్టుల విషయంలో తనకు వచ్చిన నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన ఆర్జీవీ తనను అరెస్టు చేస్తారేమో అని అనుమానం వ్యక్తంచేశారు. తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడే ఆర్జీవీకి భయం మొదలైందని కూటమి శ్రేణులు కామెంట్స్ చేశాయి. ఇప్పుడు పోలీసులకు చిక్కకుండా పారిపోవడంతోపాటు నేరుగా విచారణకు హాజరుకాబోనని... డిజిటల్ విచారణకు ఓకే చెప్పడం కూడా అందుకే అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్‌కు అనుకూలంగా చిత్రాలు తీసిన ఆర్జీవీ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫ్యామిలీపై వివాదాస్పద పోస్టులు పెట్టారు. ఎవడైతే నాకేంటి అన్నట్టు కామెంట్స్ చేయడమే కాకుండా సోషల్ మీడియా పోస్టులు కూడా పెట్టారు. ప్రత్యర్థులను రెచ్చగొట్టేలా వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పెట్టిన పోస్టులు ఇప్పుడు ఆర్జీవీ మెడకు చుట్టుకుంటున్నాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
26 నవంబర్
2024






# ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం

## 295 పరుగుల తేడాతో భారీ విజయం

**పెర్త్ :** అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాస్ పరాజయాన్ని మరిచి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. 534 పరుగుల కొండంత లక్ష్యంతో ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా 58.4 ఓవర్లలో 238 పరుగులకు కుప్పకూలింది. ట్రావిస్ హెడ్ (89బీ 101 బంతుల్లో, 8 ఫోర్లు), మిచెల్ మార్ష్ (47బీ 67 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), అలెక్స్ కేరీ (36బీ 58 బంతుల్లో, 2 ఫోర్లు) పోరాటంతో ఆసీస్ గౌరవంగా ఓడింది. లేదంటే రికార్డు ఓటములు చవిచూసేది. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లతో విజృంభించారు. వాషింగ్టన్ సుందర్ రెండు, నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా ఒక్క వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోరు 12/3తో నాలుగో రోజు ఆట ఆరంభించిన ఆస్ట్రేలియాను సిరాజ్ ఆదిలోనే దెబ్బకొ ట్టాడు. ఉస్మాన్ ఖవాజా (4బీ 13 బంతుల్లో)ను పెవిలియన్‌కు చేర్చాడు. తన తొలి ఓవర్ మూడో బంతికే ఉస్మాన్ ఖవాజా (4బీ 13 బంతుల్లో) బోల్తాకొట్టించాడు. టెస్టుల్లో ఖవాజాను సిరాజ్ ఔట్ చేయడం ఇది మూడో సారి. ఆసీస్ ఓపెనర్ ఖవాజాకు 81 బంతులు సంధించిన సిరాజ్ 31 పరుగులిచ్చి మూడు సార్లు పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ (17బీ 60 బంతుల్లో)ను సిరాజ్ ఔట్ చేశాడు. స్టన్నింగ్ డెలివరీతో కుదురుకున్న స్మిత్‌ను సిరాజ్ బోల్తాకొట్టించాడు. దీంతో ట్రావిస్ హెడ్- స్మిత్ 62 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయితే భారత్ విజయాన్ని ట్రావిస్ హెడ్-మిచెల్ మార్ష్ కాస్త ఆలస్యం చేశారు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 87 బంతుల్లో 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్‌ను బుమ్రా, మార్ష్‌ను నితీశ్ రెడ్డి ఔట్ చేయడంతో ఆసీస్ పతనం ఖరారైంది. అలెక్స్ కేరీ పోరాటం ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది. యశస్వీ జైస్వాల్ (161బీ 297 బంతుల్లో, 15 ఫోర్లు, 3 సిక్సర్లు), విరాట్ కోహ్లి (100 నాటౌట్‌బీ 143 బంతుల్లో, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకాల మోత మోగించడంతో రెండో ఇన్నింగ్స్‌ను భారత్ 487/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150, ఆసీస్ 104 పరుగులకే పరిమితమైంది.

### బ్యాటింగ్ వైఫల్యంతో ఓడాం : ప్యాట్ కమిన్స్

బ్యాటింగ్ వైఫల్యంతో పాటు ప్రణాళికలకు తగ్గట్లు ఆడకపోవడమే తమ ఓటమిని శాసించిందని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసిందని చెప్పాడు. ఏదో ఒక మ్యాచ్‌లో ఏది కలిసి రాదని, ఈ మ్యాచ్ కూడా అలాంటిదేనని తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా సోమవారం ముగిసిన తొలి టెస్ట్‌లో భారత్ 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. 534 పరుగుల భారీ లక్ష్యచేధనతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 238 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో బుమ్రా, సిరాజ్ మూడేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్ రెండు వికెట్లు పడగొట్టాడు. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణాకు తలో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ప్యాట్ కమిన్స్... తప్పిదాలపై ఫోకస్ పెట్టి అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌కు సిద్ధమవుతామని తెలిపాడు. తమ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయామన్నాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ మ్యాచ్ కోసం మేం బాగానే సన్నదమయ్యాం. జట్టులోని ప్రతీ ఒక్కరు ఉత్సాహంగా కనిపించారు. కానీ వ్యూహాలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. ఇదే మా ఓటమిని శాసించింది. రెండు రోజులు విశ్రాంతి తీసుకొని అడిలైడ్‌లో ప్రాక్టీస్ మొదలు పెడుతాం. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. తొలి టెస్ట్‌లో చేసిన తప్పిదాలపై చర్చిస్తాం. ఈ మ్యాచ్‌లో మాకు ఏది కలిసిరాలేదు. రెండో రోజు నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా తొలి రోజు ఆటలో మా బ్యాటింగ్ వైఫల్యం తీవ్ర నష్టం చేసింది. ఆ రోజు మేం బ్యాట్‌తో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. జట్టులో చాలా మంది అనుభవం కలిగిన ఆటగాళ్లు ఉన్నారు. టీమ్ ఓటమికి దారితీసిన కారణాలను విశ్లేషిస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజెంటేషన్ సందర్భంగా సరదా ఘటన చోటు చేసుకుంది. మ్యాచ్ అనంతరం బుమ్రా, కమిన్స్.. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్‌కు సిద్ధమయ్యారు. ఇద్దరు ముచ్చట్లో మునిగిపోయారు. హోస్ట్ ఆడమ్ గిల్ క్రిస్ట్.. ప్యాట్ కమిన్స్‌ను పిలవగా.. అతను వినిపించుకోలేదు. బుమ్రాతో మాటల్లో లీనమయ్యాడు. వెంటనే బుమ్రా పిలుస్తున్నారని చెప్పడంతో అప్పుడు వచ్చి ఓటమికి గల కారణాలు చెప్పాడు.

## చరిత్ర సృష్టించిన నయా కెప్టెన్ బుమ్రా

రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 487/6 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150, ఆసీస్ 104 పరుగులకే పరిమితమైంది. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు, రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లతో సత్తాచాటిన బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. అయితే రోహిత్ శర్మ గైర్హాజరీలో జట్టును గొప్పగా విజయపథంలో నడిపించిన బుమ్రా సారథిగా అరుదైన ఘనతలు సాధించాడు. పెర్త్‌లో ఆస్ట్రేలియాను ఓడించిన రెండో ఏషియన్ కెప్టెన్‌గా బుమ్రా చరిత్రకెక్కాడు. అంతకుముందు ఈ ఘనతను అనిల్ కుంబ్లే (2008) సాధించాడు. ఇక టెస్టుల్లో భారత కెప్టెన్లు బౌలింగ్‌లో సాధించిన అత్యుత్తమ గణాంకాల జాబితాలో బుమ్రా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (10/35) వర్సెస్ వెస్టిండీస్-1983బీ బిషన్ సింగ్ (10/194) వర్సెస్ ఆస్ట్రేలియా-1977బీ బిషన్ సింగ్ (9/70) వర్సెస్ న్యూజిలాండ్- 1976బీ జస్‌ప్రీత్ బుమ్రా (8/72) వర్సెస్ ఆస్ట్రేలియా- 2024బీ కపిల్ దేవ్ (8/109) వర్సెస్ ఆస్ట్రేలియా-1985. పిచ్‌లో కాస్త ఘాటు తగ్గింది: బుమ్రావిజయానంతరం టీమిండియా కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. తాను 2018లో ఆడిన పెర్త్ పిచ్‌తో పోలిస్తే ఈ సారి పెర్త్ వికెట్‌లో ఘాటు తగ్గిందని అన్నాడు. "సిరీస్‌ను చక్కగా ఆరంభించడం సంతోషంగా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఒత్తిడికి గురైన తర్వాత గొప్పగా పుంజుకున్న తీరు పట్ల గర్వపడుతున్నాను. 2018లో పెర్త్‌లో ఆడినప్పుడు వికెట్ తొలుత సాఫ్ట్‌గా ఉంది. ఆ తర్వాత వేగంగా-వేగంగా మారిపోయింది. ఆ అనుభవంతో పోలిస్తే ఈ వికెట్ కాస్త ఘాటు తగ్గింది. ప్రక్రియ, సామర్థ్యంపైనే నేను నమ్ముతాను. అనుభవం ఎంతో ముఖ్యం. అదే ఆటలో భిన్నంగా చేయడానికి సాయపడుతుంది" "ఇక జైస్వాల్ టెస్టు కెరీర్‌ను గొప్పగా ఆరంభించాడు. అతని కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా భావిస్తున్నా. అతను బంతిని వదిలేయడం, సందర్భాన్ని బట్టి ఎటాకింగ్ గేమ్ ఆడటం బాగుంది. విరాట్ కోహ్లి గురించి మాట్లాడాలంటే.. అతను ఫామ్ కోల్పోయాడనేది ఉండదు. సవాలైన వికెట్లపై ఓ బ్యాటర్ ఫామ్‌ను అంచనా వేయలేం. అతను నెట్స్‌లో మంచి లయతో ఉన్నాడు" అని బుమ్రా పేర్కొన్నాడు.




## ఆర్‌సీబీలోకి భువనేశ్వర్ కుమార్

టీమిండియా వెటరన్ పేసర్, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు చేసింది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో పోటీ పడి మరి రూ. 10.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన ఈ వెటరన్ పేసర్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. ముంబై ఓనర్ ఆకాశ్ అంబానీ, లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా తగ్గేదేలే అన్నట్లు బిడ్ వేసారు. దాంతో భువనేశ్వర్ కుమార్ ధర అమాంతం రూ. 10 కోట్లకు చేరింది. రూ. 10.50 కోట్లకు లక్నో ఆఖరి బిడ్ వేయగా.. ముంబై తప్పుకుంది. లక్నో ఖాయమనే సమయంలో ఎంట్రీ ఇచ్చిన ఆర్‌సీబీ.. రూ. 10.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఆఖరి వరకు వేచి చూసిన ఆర్‌సీబీ తెలివిగా వ్యవహరించి సొంతం చేసుకుంది. గత సీజన్ వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన భువనేశ్వర్ కుమార్.. 176 మ్యాచ్‌లు ఆడి 181 వికెట్లు తీసాడు. 2011 నుంచి ఐపీఎల్ ఆడుతున్న భువీకి అపారమైన అనుభవం ఉంది. నకుల్ బాల్స్, యార్కర్లు, స్లోయర్ బాల్స్ వేయడంలో భువనేశ్వర్ కుమార్ స్పెషలిస్ట్. డెత్, పవర్ ప్లే బౌలింగ్ స్పెషలిస్ట్‌గా టీమిండియాతో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భువీ ఎన్నో విజయాలు అందించాడు. బెంగళూరు హోమ్ గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియానికి భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుంది. చిన్నమైదానంలో భువీ స్లో బౌలింగ్ పరుగులు కట్టడి చేయడానికి ఉపయోగపడనుంది. ఈ క్రమంలోనే భువీ కోసం ఆర్‌సీబీ భారీ ధర చెల్లించింది. భువనేశ్వర్ కుమార్‌ను కొనుగోలు చేయడంపై ఆర్‌సీబీ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




**ఆర్‌సీబీ కొనుగోలు చేసిన ఆటగాళ్లు:**

జోష్ హేజిల్‌వుడ్ (రూ. 12.50 కోట్లు), ఫిల్ సాల్ట్ (రూ. 11.50 కోట్లు), జితేశ్ శర్మ (రూ. 11 కోట్లు), లివింగ్‌స్టన్ (రూ. 8.75 కోట్లు), రసిక్ సలాం (రూ. 6 కోట్లు), సుయాష్ శర్మ (రూ. 2.60 కోట్లు), కృనాల్ పాండ్యా(రూ. 5.75 కోట్లు), భువనేశ్వర్ కుమార్(రూ. 10.75 కోట్లు)

## సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి అభినవ్ మనోహర్

భినవ్ మనోహర్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లోకి దూసుకొచ్చిన కొత్త ప్లేయర్. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా కొనసాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా ఆక్షన్ సందర్భంగా తొలి రోజే ఎస్ఆర్‌హెచ్ ఓనర్ కావ్యా మారన్ కంట్లో పడ్డ కన్నడిగుడు. భారీ రేటుకు అమ్ముడుపోయాడు. 3.20 కోట్ల రూపాయలకు అతన్ని కొనుగోలు చేసింది సన్‌రైజర్స్.2022లో ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అభినవ్ మొన్నటివరకు గుజరాత్ టైటాన్స్‌లో కొనసాగాడు. ఇప్పటివరకు ఆడిన 19 మ్యాచ్‌లల్లో 231 పరుగులు చేశాడు. 132.76 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడు. అతని వ్యక్తిగత అత్యధిక స్కోర్ 43. ఈ సారి వేలంపాట కోసం అభినవ్ మనోహర్‌ను గుజరాత్ టైటాన్స్ రిలీజ్ చేసింది. దీనితో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో చోటు దక్కించుకోగలిగాడు. ఐపీఎల్ వేలంపాట కొనసాగుతున్న సమయంలో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తోన్న మహారాజ ట్రోఫీ 2024లో చెలరేగాడు. ఈ టోర్నమెంట్‌లో శివమొగ్గ లయన్స్ తరఫున ఆడుతున్నాడు అభినవ్. ఈ ట్రోఫీలో భాగంగా చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు బ్లాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపులు మెరిపించాడు. లోయర్ మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన అభినవ్.. 24 బంతుల్లోనే 59 పరుగులు చేసి, నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో ఒక ఫోర్, ఏడు భారీ సిక్సర్లు ఉన్నాయి. అతనికి తోడుగా మోహిత్ బీఏ, రోహన్ నవీన్ ధాటిగా ఆడటంతో శివమొగ్గ లయన్స్.. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు బ్లాస్టర్స్.. ఈ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ క్రమంలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయింది. కేప్టెన్ మయాంక్ అగర్వాల్ 17 బంతుల్లో 33, శుభాంగ్ హెగ్డే- 41 బంతుల్లో ఆరు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 85, వికెట్ కీపర్ బ్యాటర్ సూరజ్ అహూజా- 38 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 82 పరుగులు చేయడంతో బెంగళూరు బ్లాస్టర్స్ ఇంకా ఓ ఓవర్ మిగిలివుండగానే విజయం సాధించింది.





## గ్లామర్ గేట్లు ఎత్తేసిన మహానటి!

టాలీవుడ్ లో పద్ధతిగా కనిపించే హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. 'నేను శైలజ' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ ప్రారంభం నుంచీ బోల్డ్ రోల్స్ కు దూరంగానే ఉంటూ వచ్చింది. కమర్షియల్ చిత్రాల్లో మోడరన్ గర్ల్ రోల్స్ చేసినా సరే.. ఎన్నడూ హద్దులు దాటలేదు. ఇప్పటి వరకూ స్క్రీన్ మీద ఎక్కడా గ్లామర్ షో చెయ్యలేదు. తన అభినయంతోనే 'మహానటి'గా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే ఇప్పుడు కీర్తి గ్లామర్ గేట్లు ఎత్తేసినట్లు కనిపిస్తోంది. బాలీవుడ్ డెబ్యూ కోసం తనలోని కొత్త యాంగిల్ ను చూపిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు తమిళ మలయాళ చిత్రాలతో సౌత్ లో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న కీర్తి సురేష్.. "బేబీ జాన్" మూవీతో బాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. 'తేరి' హిందీ రీమేక్ గా తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ లో, హీరో వరుణ్ ధావన్ కు జోడీగా నటిస్తోంది. మాతృకలో సమంత రూత్ ప్రభు పోషించిన పాత్రలో కీర్తి కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన టీజర్ లో ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి 'నెయిన్ మటక్కా' అనే వీడియో సాంగ్ రిలీజయింది. ఇందులో వరుణ్ ధావన్ తో కలిసి డ్యాన్స్ లతో అదరగొట్టింది కీర్తి. అంతేకాదు గ్లామర్ అవతార్ లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇన్నాళ్లూ ఎక్కువ శాతం సాంప్రదాయ దుస్తుల్లోనే కనిపించి ఆడియన్స్ ను ఆకట్టుకున్న కీర్తి సురేష్.. 'నెయిన్ మటక్కా' పాటలో థైస్ కనిపించేలా చిట్టి పొట్టి డ్రెస్సుల్లో కనిపించింది. కీర్తి ఇంతకుముందెన్నడూ ఇలాంటి కాస్ట్యూమ్స్ లో ఇంత గ్లామరస్ గా కనిపించలేదని చెప్పాలి. అందుకే బాలీవుడ్ దృష్టిని ఆకర్షించడానికే మహానటి రూటు మార్చిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే కేవలం ఈ సాంగ్ లో మాత్రమే ఆమె ఇలా కనిపిస్తుందా? లేదా సినిమాలో క్యారక్టర్ ఇలానే ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే 'తేరి'లో సమంత పాత్రకు ఇలాంటి గ్లామర్ టచ్ ఇవ్వలేదు. హిందీ ఆడియన్స్ కోసం మార్పులు చేశారేమో అనిపిస్తుంది.



## మోడ్రన్ లుక్స్‌లో మెరిసిపోతున్న గ్లామర్ క్వీన్ కృతి

టాలీవుడ్‌లో మొన్నటి వరకు సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన కృతి శెట్టి ఈమధ్య వరుస ఫ్లాప్స్ తో కాస్త స్లో అయ్యింది. అయినప్పటికీ తన చీరల సొగసు, మోడ్రన్ డ్రెస్సింగ్‌తో ఎప్పటికప్పుడు అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈమధ్య పాప కెరీర్‌లో బిగ్ హిట్స్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె హవా అస్సలు తగ్గడం లేదు. ఆమె తాజాగా షేర్ చేసిన పిక్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. కృతి శెట్టి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ ఫోటోల్లో మోడ్రన్ స్టైల్‌లో డిఫరెంట్ లుక్స్‌తో కృతి కనిపించింది. రంగురంగుల టాప్, పర్‌ఫెక్ట్ ఎక్స్‌ప్రెషన్‌తో ఫోటోల కోసం ఫోజులిస్తూ ఆమె చలాకీతనాన్ని, అందాన్ని మరింత హైలైట్ చేసింది. ముఖ్యంగా, ఈ ఫోటోలలో ఆమె సింపుల్ గా ఉన్నా కూడా తన గ్లామర్ టచ్‌ను మిస్ చేయకుండా కంట్రోల్ చేస్తూ క్యూట్ లుక్స్‌తో మెరిసింది. ఈ ఫోటోలకి నెటిజన్లు ఫిదా అయి-ఎపోయారు. "నీ నవ్వు చూడటమే థెరపీ, నువ్వు మెరిసే చందమామ" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో కృతి ఫాలోవర్స్ ఆమె అందచందాలను తెగ ప్రశంసిస్తున్నారు. కృతికి ఉండే కలర్ టోన్, నేచురల్ లుక్స్ ఆమె ఫోటోలకు అదనపు ఆకర్షణను తీసుకొచ్చాయి. ఇక కెరీర్ విషయానికి వస్తే, ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన కృతి, ఆ తర్వాత వరుస హిట్స్‌తో సక్సెస్ రేట్ పెంచుకుంది. కానీ ఆ తరువాత చేసిన చిత్రాలు అంతగా రాణించలేకపోయాయి.



## తనెవరో అందరికీ తెలుసు..
### రిలేషన్‌షిప్‌పై -రష్మిక మందన్న

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు, కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే.. అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986